# అపారదర్శకం

తీపి పదార్థాలకు నోరూరదు

షోకేసు అద్దాలు నిస్వార్థంగా బ్రతుకుతాయి

జలపాతంలా దుమికే మౌనం చెక్కనాపై పగిలిపోగలదు

భూమి గదిలో కునుకుతీసే కబోది లావాసర్పం ఏమీ గుర్తించలేదు

బైపాసు దారి కిక్కిరిసిపోతే వాహనాలకు విశ్రాంతి లేదు

ఇంధనంకోసం యాచిస్తూ సాగితే ప్రయాణం తెల్లారిపోతుంది

నివ్వెరపరిచే సూది చినుకులు కురుస్తూ వెలుస్తూ అదృశ్యమైపోతాయి

పసిపిల్లల కలల్లో పల్లకీ బోయీల పాదాల చప్పుళ్ళు వినిపిస్తాయి

వలపు చూపులు పొదుపు చేస్తే కోరికల పగ్గాలు తెగుతాయి

రాళ్ళు విసిరితేనే తినగల ఈతపళ్ళు రాలతాయి.

18.05.92